ప్రజాశక్తి

బుధవారం 11 అక్టోబర్ 2023

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

మహిళా సెక్యూరిటీ గార్డ్ ఆత్మహత్యాయత్నం

- ఎక్స్‌ఫర్ట్ సంస్థ సూపర్వైజర్ల మానసిక, శారీరక వేధింపులే కారణం - జిజిహెచ్ క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న బాధితురాలు వడ్డే పద్మావతి

- రెండు రోజులపాటు అబ్జర్వేషన్ లో ఉండాలన్న వైద్యులు - కారకులపై కఠిన చర్యలు తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిజిహెచ్ గైనిక్ వార్డులో విధులు నిర్వహిస్తున్న సీనియర్ మహిళా సెక్యూరిటీ గార్డు వడ్డే పద్మావతిని పురుష సూపర్వైజర్లు రవితేజ, ఫిరోజ్ ఖాన్, వలి రామస్వామి వేధింపులను భరించలేక మంగళవారం ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... ఎక్స్‌ఫర్ట్ సంస్థ సూపర్వైజర్ల వేధింపులు భరించలేక మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో వైద్య చికిత్సలు పొందుతున్నారు. గైనిక్ వార్డులో రోగుల నుంచి డబ్బులు వసూలు చేశారని ఇద్దరు మహిళా సెక్యూరిటీ గార్డులపై ఆరోపణలు వచ్చాయి. ఒక మహిళ సెక్యూరిటీ గార్డును వదిలి పెట్టి మరో మహిళా సెక్యూరిటీ గార్డ్‌ను వేధించారు. తప్పుచేసినట్లు లెటర్ రాసివ్వాలని ఒత్తిడి చేశారు. రెండు వారాలుగా ఈ వేధింపులు కొనసాగుతున్నా అవమానాలను భరిస్తూ వచ్చారు. ఇంత జరుగుతున్నా ఆసుపత్రిలో సూపరిన్‌టెండెంట్ స్థాయి అధికారులకు ఆర్ఎంఒలకు, సిఎస్ఆర్ఎంఒలకు ఈ సమస్యలు తెలియకపోవడం శోచనీయం. కేవలం సెక్యూరిటీ కోఆర్డినేటర్ ఆధీనంలోనే ఈ సమస్యలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. సమస్యను వేలెత్తి చూపిన మహిళా సెక్యూరిటీ గార్డుల పట్ల ఎక్స్‌ఫర్ట్ సంస్థ అధికారులు వివక్ష చూపుతూ వారిని విధుల నుంచి తొలగిస్తూ కొత్తవారిని నియమిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితురాలు వడ్డే పద్మావతికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ఇటీవలే వివాహం జరిపించారు. ఆమెకు భర్త మరణంతో ఒంటరి మహిళగా ఉద్యోగం చేస్తూ కుమారుని చదివిస్తూ జీవన పోరాటం చేస్తున్నారు.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎక్స్‌ఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 170 మంది పైగా మహిళా, పురుష సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహిస్తున్నారు. సెక్యూరిటీ గార్డులపై ఉన్నతాధికారులుగా సూపర్వైజర్లు వారి పైన ఎస్ఐలు, వారి పైన కోఆర్డినేటర్ ఎక్స్‌ఫర్ట్ సంస్థ నియమించింది. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళ సెక్యూరిటీ గార్డుల పట్ల పురుష సూపర్వైజర్లు, ఎస్ఐలు అసభ్యంగా ప్రవర్తిస్తూ తాము చెప్పినట్టు వినని సెక్యూరిటీ గార్డులను అందరి ముందు అవమానిస్తూ మానసికంగా వేధిస్తున్నారు. డ్యూటీలకు వెళ్లనివ్వకుండా అక్కడే గంటల కొద్దీ నిలబెట్టుకుని చివాట్లు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈక్రమంలో పద్మావతి ఆత్మహత్యాయత్నం జరిగింది.

మహిళ సెక్యూరిటీ గార్డుకు న్యాయం చేయాలి

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ సెక్యూరిటీ గార్డును పరామర్శిస్తున్న నాయకులు

జిజిహెచ్ మహిళ సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య యత్నానికి కారకులైన ఏజెన్సీ ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు కర్నూలు నగర కమిటీ డిమాండ్ చేసింది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న వడ్డే పద్మవతి ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ ఎస్ఐల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, విజయ్ (రామాంజనేయులు) పరామర్శించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను ఆమె ద్వారా తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రభుత్వం వారు పేషెంట్లకు వారి బంధువులకు రక్షణగా భద్రత కోసం సెక్యూరిటీ గార్డ్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. రెండేళ్ల క్రితం టెండర్ దక్కించుకున్న ఎక్స్‌ఫర్ట్ ఏజెన్సీ రావడంతోనే అవినీతికి పాల్పడుతూ పనిచేస్తున్న సెక్యూరిటీగార్డ్స్‌ను భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా తొలగించి వారి స్థానంలో పర్మనెంట్ ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసి లక్షల రూపాయలు వసూలు చేసుకొని అవినీతికి పాల్పడిందని గుర్తు చేశారు. వడ్డే పద్మను చాలా కాలం నుండి లొంగ తీసుకోవాలనే దురుద్దేశంతో ఉన్న రవితేజ, ఫిరోజ్ ఖాన్ ఆమె తప్పు చేయకపోయినా, షిఫ్టులలో లేకపోయినా ఏజెన్సీ ఎస్ఐ మురళి పై ఒత్తిడి తెచ్చి ఆమెతో క్షమాపణ లెటర్ రాయించుకొని అవమాన పరుస్తూ తప్పు చేసిన వారిని కాకుండా పనిష్మెంట్ కింద ఈమెకు వేరే చోట డ్యూటీ కేటాయిస్తూ నీవు అక్కడ డ్యూటీకైనా వెళ్ళాలి, మాకైనా లొంగిపోవాలి లేదా ఎండికి చెప్పి నిన్ను డ్యూటీ నుండి తొలగిస్తామని వేధిస్తున్నారని చెప్పారని తెలిపారు. అధికారులు పోలీసు అధికారులు విచారణ చేపట్టి ఆమెకు న్యాయం చేయాలని అలా చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కోటి సంతకాలతో

రాష్ట్రపతికి విన్నవిస్తాం

- కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దళితులు ఎదుర్కొంటున్న దాడులు, దౌర్జన్యాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కారం, అంటరానితనం నిర్మూలన కోరుతూ కోటి సంతకాలతో డిసెంబర్ 4న భారత రాష్ట్రపతిని కలిసి విన్నవిస్తామని కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, కెవి.నారాయణ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ ముందు కెవిపిఎస్, వ్యకాసం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కె. వెంకట రాముడు అధ్యక్షతన జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి ఆనంద్‌బాబు, కెవి నారాయణలు మాట్లాడారు. దళితుల హక్కులు, సామాజిక న్యాయం, పని భద్రత, భూమి సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే సెప్టెంబర్ 10 నుండి 28 దాకా రాష్ట్రవ్యాప్తంగా వాడవాడనా దళితులను చైతన్యం చేసి, 29న విజయవాడలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ ఉద్యమాన్ని మరింత విస్తృత పరుస్తూ దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్నామన్నారు. సమస్యలపై పేదల్లో మరింత చర్చ పెట్టి, వాటిపై ప్రశ్నించే వాళ్ళుగా తయారు చేస్తూ.. దేశవ్యాప్తంగా కోటి సంతకాలను సేకరించి దేశ ప్రథమ పౌరురాలు అయిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు డిసెంబర్ 4న అందజేయబోతున్నామన్నారు. సబ్ ప్లాన్ చట్టం, అట్రాసిటీ చట్టం పగడ్బందీగా అమలు చేయడంతో పాటు జస్టిస్ పున్నయ్య, కోనేరు రంగారావు కమిటీల సిఫారసులను అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పని కల్పించడంతోపాటు పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనిని పెట్టాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, కాటికాపరులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి, డప్పు చర్మకారులకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని, దాడులు దౌర్జన్యాలను అరికట్టి అంటరానితనాన్ని సంపూర్ణంగా నిర్మూలించాలనే డిమాండ్లతో మహా సామాజిక ఉద్యమాన్ని నిర్వహించబోతున్నామన్నారు. కెవిపిఎస్ వ్యకాసం సంఘాలుగా నిర్వహిస్తున్న ఈ సామాజిక ఉద్యమానికి దళితులు, వ్యవసాయ కూలీలు వివిధ ప్రజాతంత్ర వాదులు, ప్రజాస్వామ్య శక్తులు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవస్వామి, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు సోగరాజు మునయ్య, దళిత ఉద్యోగుల సంఘం నాయకులు లింగస్వామి, టిడిపి నాయకులు రామాంజనేయులు, లింగం గౌడ్, ఈరన్న, కౌలు రైతు సంఘం నాయకులు కృష్ణ, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, కెవిపిఎస్ మహిళా విభాగం నాయకులు డి.విజయమ్మ, చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.చక్రపాణి, సిఐటియు నాయకులు నరసింహులు, కెవిపిఎస్ న్యూ సిటీ అధ్యక్షులు యేసు రాజు, నాయకులు శ్రీనివాసులు, డేవిడ్, డప్పు కళాకారుల సంఘం నాయకులు సుధాకర్ మద్దతుగా పాల్గొని సంతకాలు చేశారు.

ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల

సమస్యలు పరిష్కరించాలి

- ధర్నా చౌక్ లో 36 గంటల ధర్నా,వంట వార్పు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నగరంలోని ధర్నా చౌక్ లో 36 గంటల దీక్షలు వంట వార్పు కార్యక్రమాన్ని దీక్షలను వెలుగు యానిమేటర్ల సంఘం జిల్లా నాయకురాలు పద్మావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వెలుగు విఒఎలు కోరిన న్యాయమైన డిమాండ్ల పరిస్కారం చేసేందుకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని, 15 సంవత్సరాలు దాటిన విఒఎలకు వేతనాన్ని ప్రభుత్వం ఇవ్వాలని, లోగో యాప్ కోసం ప్రభుత్వం 5 జి ఫోన్‌లను ఇవ్వాలని తెలిపారు. అందులో భాగంగా 36 గంటల దీక్షలను చేస్తున్న విఒఎలకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు పి.నిర్మల, మధ్యాహ్న భోజన నాయకులు శ్రావణి, శ్రీలత, దేవనకొండ, కోడుమూరు సిసిలు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరావు, విఒఎల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెప్ప, సుంకన్న, యానిమేటర్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఎ.భార్గవ్‌తేజ

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత, నిర్మూలనకు కృషి చేద్దామని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ కాలనీ లోని, నగర పాలక న్యూ కౌన్సిల్‌హాల్‌లో ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిరోధక నిబంధనలు 2023 పై, వార్డు సచివాలయ పరిపాలన, మహిళ – శిశు సంరక్షణ కార్యదర్శులకు అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ బాల్య వివాహాల సామాజిక రుగ్మతను నిర్మూలించే బృహత్తర బాధ్యత అందరి పై ఉందని, బాల్య వివాహాల నిర్మూలన ద్వారానే మాత, శిశు మరణాలను పూర్తిగా నిరోధించడం సాధ్యమని, కాబట్టి కార్యదర్శులు అందరూ తమ పరిధిలో ప్రజలకు విస్తృత అవగాహణ కల్పిస్తూ, నిఘా ఉంచాలని కోరారు. ఈ సదస్సులో ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ శ్రీనివాసులు , సిడిపిఒ జి.అనురాధ , సామాజిక కార్యకర్త ఉషా రాణి పాల్గొన్నారు.

ఆర్‌ఒబి నిర్మాణాలకు సహకరించండి

- కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రైల్వే గేట్లపై రోడ్డు ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తగిన విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భారత్ రైల్వే ప్రాజెక్టు క్రింద (కేంద్ర ప్రభుత్వ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మంత్రిత్వ శాఖ) , రైల్వే శాఖకు చెందిన గతి శక్తి ప్రాజెక్టులు సంయుక్తంగా జిల్లాలోని తొమ్మిది రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల పైన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణాలకు 100 శాతం నిధులు సంయుక్తంగా భరిస్తుందన్నారు. జిల్లాలోని తొమ్మిది రైల్వే లెవెల్ క్రాసింగుల దగ్గర బ్రిడ్జిల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు, నిర్మాణాలు ఏవి కూడా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని నష్టపోవాల్సి వస్తే వారి నుండి నష్టపరిహారం పొందే విధంగా చర్యలు ఉండాలన్నారు. అవసరమైన ప్రాంతంలో రీ లోకేషన్ , రిహాబిలిటేషన్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంకా జరగాల్సిన సంయుక్త (రాష్ట్ర ప్రభుత్వం తరపున మరియు రైల్వే శాఖ) సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ నాగరాజు, పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ ఉమాపతి, సంబంధిత శాఖల ఇంజనీర్లు, రైల్వే ఇంజనీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

కల్లూరు ఎఐపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఎపి రైతు సంఘం ఫిర్యాదు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కల్లూరు ఏవో శ్రీనివాస్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ను జి.రామకృష్ణ ఎ. కష్ణ జిల్లా నాయకులు హరిబాబు కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా కల్లూరు మండలం అగ్రికల్చర్ ఆఫీసర్‌గా పని చేస్తూ రాజకీయ నాయకులు అండదండలతో అనేక రకాల అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఆయనను తక్షణమే కల్లూరు నుండి బదిలీ చేసి సమగ్రమైన విచారణ చేపట్టాలన్నారు. ఖరీఫ్ సీజన్లో విత్తనాలు షాపు యజమానులు తమ ఇష్టం వచ్చిన ధరకు అమ్మారని, పత్తి విత్తనంలోని యూఎస్ రకం విత్తనానికి డిమాండ్ ఉండగా 800 ప్యాకెట్ ధర అమ్మాల్సి ఉండగా అమ్మాల్సి రూ. రెండువేల పైచిలుకు అమ్మారన్నారు. ఈ విషయం కర్నూలు నగరానికి చుట్టుపక్కల ఉండే మండలాలలో ఏ రైతును అడిగిన చెబుతారన్నారు. నకిలీ విత్తనాలు ఇబ్బందిగా అమ్ముతున్నారన్నారు. కాలం చెల్లిన విత్తనాలు అమ్ముతున్నారు. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దృష్టికి తీసుకుపోగా శ్రీనివాసరెడ్డిని విచారణ నిమిత్తం పంపితే అక్కడ కాలం చెల్లిన మిరప విత్తనాలు లేవని, అసలే అమ్మడం లేదని కేవలం పత్తి, సన్‌ఫ్లవర్ విత్తనాలు మాత్రమే ఆ షాపులో అమ్ముతున్నారని చెప్పడం వెనకాల ఆయన స్వలాభం ఉందని రైతు సంఘం నాయకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ విచారణ చేయిస్తానని తప్పులు ఉంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటానని రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చారన్నారు. కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు కాపీని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మికి, డిఆర్ఒ మధుసూదన్‌నకు కూడా ఇచ్చారు.

దేశాయి తండాలో నీటి సమస్య తీర్చండి : సిపిఎం

ఎంపిడిఒ కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని దేశాయి తండా లో నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. మంగళవారం ఎంపిడిఒ సావిత్రికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ మండలం పరిధిలోని దేశాయి తండాలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. గ్రామం లో కేవలం కొన్ని రోజులు మాత్రమే నీటి ట్యాంకుతో నీళ్ల తోలడం జరిగిందని, తరువాత ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయడం లేదన్నారు. దీంతో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందన్నారు. ఇప్పటికయినా అధికారులు స్పందించి గ్రామంలో నీటి సమస్యను పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తిరి రమేష్, సిఐటియు మండల కమిటీ అధ్యక్షులు రంగస్వామి, నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఒక్క ఎకరా కూడా ఎండకూడదు

- నంద్యాలలో యూరియా కొరతపై ఛైర్మన్ ఆగ్రహం
- ఓర్వకల్ ఎంఇఒను ఎందుకు రిలీవ్ చేయరు
- డిప్యూటీ డిఇఒపై ఓర్వకల్ జెడ్పిటిసి అసహనం

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

ఉమ్మడి కర్నూలు జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా చేయాలని, ఖరీఫ్ ఆయకట్టుకు నీరందించాలని, ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ మినీ మీటింగ్ హాలులో జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి సమక్షంలో ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సాంఘిక సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమం, ఇరిగేషన్, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొని జడ్‌పిటిసిలు అడిగిన సమస్యలపై సమాధానాలు, చేయాల్సిన అభివృద్ధిపై చర్చించారు. జడ్‌పి ఛైర్మన్ పాపిరెడ్డి నంద్యాల అగ్రికల్చర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. రైతులకు యూరియా కొరత ఉంటే కనీసం ఆర్‌బికెల ద్వారా ఎక్కడ ఎంత లోటు ఉందనే విషయాన్ని అధికారులు గుర్తించలేదన్నారు. ఇరిగేషన్, హంద్రీనీవా, ఎల్‌ఎల్‌సి, కెసి కెనాల్‌పై మాట్లాడుతూ... ఖరీఫ్ పంటలకు ఎక్కడా నీటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ఉన్నంతలో ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. ఇప్పటిదాకా స్థాయి సంఘాల సమా వేశాలకు రాకుండా ఉన్న నేషనల్ హైవే అనం తపురం, నంద్యాల అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. స్థాయి సంఘాలకు ప్రతి జిల్లా అధికారులు హాజరు కావాలని, లేకపోతే సబార్డినేట్లను పంపాలని తెలిపారు.

ఎవరేమన్నారంటే : ఓర్వకల్ జడ్‌పిటిసి మాట్లాడుతూ... ఓర్వకల్ ఎంఇఒను బదిలీ చేసినా ఎందుకు రిలీవ్ ఆర్డర్ ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని తెలిపారు. సిఇఒ నాసర రెడ్డి మాట్లాడుతూ... తక్షణమే రిలీవ్ ఆర్డర్ ఇవ్వాలని డిప్యూటీ డిఇఒను ఆదేశించారు. గడివేముల జడ్‌పిటిసి మాట్లాడుతూ... అలగనూరు రిజర్వాయర్‌ను త్వరగా పూర్తి చేయాలని, ఒక్క టిఎంసి ఉన్న నీరు కూడా లేకుండా పోయిందని తెలిపారు.ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రెండు నెలల్లోపు పనులు మొదలు పెడతామన్నారు. కోడుమూరు జడ్‌పిటిసి మాట్లా డుతూ... కోడుమూరులో తాగు నీటి సమస్యనను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఆత్మకూరు జడ్‌పిటిసి మాట్లా డుతూ గార్గేయ పురం నుంచి ఆత్మ కూరుకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు వేగ వంతం చేయాలని, ప్రయాణికులు ఇబ్బందు లు పడుతున్నారని తెలిపారు. డిప్యూటీ సిఇఒ వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఛైర్మన్లు బుజ్జమ్మ, దివ్య, ఛైర్మన్ సిసి అశ్విని కుమార్, ఎఒ జితేంద్ర పాల్గొన్నారు.

12న 'వ్యవసాయ రంగ సంక్షోభం - ప్రత్యామ్నాయ విధానాలు' రాష్ట్రస్థాయి సదస్సు

పజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభానికి గురవుతున్న సందర్భంగా వ్యవసారంగా సంక్షోభం- ప్రత్యామ్నాయ విధానాలు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేశామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు , సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రొఫెసర్ ఎన్. పురేంద్ర ప్రసాద్ హాజరవుతున్నారన్నారు. వామపక్ష పార్టీల జిల్లా నాయకులు హాజరవుతున్నారని, జిల్లాలో ఉన్న రైతులు మేధావులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో రైతన్న అనేక కష్టనష్టాల మధ్య వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఒకవైపు కరువు అకాల వర్షాలు తుఫాన్లతో పంటలు దెబ్బతింటున్నాయని, మరోవైపు వ్యవసాయ పెట్టుబడులు కూడా పెరిగాయి, పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉన్నదని, పండించిన అరకొర పంటలకు కూడా గిట్టుబాటు ధరలు దొరకడం లేదన్నారు. రైతాంగం అప్పుల పాలవుతుందని, ప్రతి రైతు రూ.2 లక్షలకు పైగా అప్పులతో జీవిస్తున్నాడని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలతో రైతులను నిండా ఉంచుతున్నాయని విమర్శించారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అందుకోసం ఈనెల 12న కర్నూలు బిఎఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించే సదస్సుకు అందరూ హాజరు కావాలని కోరారు.

12న వాహనాల వేలం

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

ఈ నెల 12న కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో పరిధిలో పట్టుబడిన వాహనాల వేలాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐ శ్రీరాములు తెలిపారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎస్‌డిపిఒ ఆధ్వర్యంలో కర్నూలు తాలూకా పోలీసు స్టేషనులో 36 మోటార్ సైకిళ్లు, 15 ఆటోలు, 11 ఫోర్ వీలర్స్ మొత్తం 62 వాహనాలకు ఈ వేలాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు 12న ఉదయం 10.00 గంటలకు తాలూకా పోలీసు స్టేషన్‌కు వచ్చి ద్విచక్ర వాహనాల కొరకు రూ. 5,000, ఆటో,కార్,క్యారేజ్, లారి తదితర వాహనాల కొరకు రూ. 10,000 ధరావత్తు చెల్లించి కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్ వారు ఇచ్చిన టోకెన్ తీసుకుని వాహనాల వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ వేలంలో వాహనం రానివారికి వారు చెల్లించిన ధరావత్తును తిరిగి చెల్లిస్తామన్నారు. ధరావత్తు చెల్లించని వారికి, టోకెన్ లేని వారికి వేలంలో అనుమతించబోమన్నారు. వేలంలో వాహనములను పొందినవారు, వేలంలో పాడిన సొమ్మును 18 శాతం జిఎస్‌టితో కలిపి వెంటనే చెల్లించాలన్నారు.

మట్కా బీటర్ అరెస్టు

మట్కా చీటీలు రాస్తూ ఉన్న ఓ వ్యక్తిని అరెస్టు చేశామని కర్నూలు మూడో పట్టణ సిఐ డి.మురళీధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమకు అందిన విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించగా కర్నూలు నగరం మారుతి నగర్‌లో నివాసముంటున్న బందెల శాంత రాజు అనే యువకుడు వార్తా ఆఫీస్ వెనుక సుమారు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మట్కా చీటీలతో పట్టుబడ్డాడని పేర్కొన్నారు. అతని వద్ద నుండి మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

నంద్యాల చెక్‌పోస్టు వద్ద పజాభిప్రాయ సేకరణ చేస్తున్న గౌరుదంపతులు

చంద్రబాబు నాయుడు అరెస్టుపై నిరసన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ఆ పార్టీ నందికొట్కూరు ఇన్‌ఛార్జి గౌరు వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ నంద్యాల చెక్ పోస్ట్ సర్కిల్ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురు షోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ నియోజ కవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, అర్బన్ నాయ కులు కాసాని మహేష్ గౌడ్, ధనుంజయ, విజయ్ యాదవ్, కిరణ్, కలాం, పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి : టిడిపి

క్రిష్ణగిరి- ప్రజాశక్తి

ఎలాంటి తప్పు చేయని చంద్రబాబును విడుదల చేయాలని టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చుంచు ఎర్రగుడి గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు, తెలుగు యువత అధ్యక్షుడు రఫీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. క్రిష్ణగిరి మండల టిడిపి ఇన్‌చార్జి కటారు కొండ మర్రి శ్రీరాములు, క్రిష్ణగిరి మాజీ జెడ్పిటిసి చుంచు ఎర్రగుడి టిడిపి నాయకులు ప్రకాష్ గౌడ్, పుల్లప్ప ,మాజీ సర్పంచి కురువమద్దయ్య లు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పై వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా జైలు పాలు చేసిందని ఆవేదన చెందారు. స్థానిక టిడిపి నాయకులు క్రిష్ణగిరి దామోదర్ నాయుడు, ఆలంకొండ మహబూబ్ బాషా , పుట్లూరు శ్రీరాములు, మర్రిరవికుమార్, కోయిలకొండ శ్రీనివాసులు, మల్లికార్జున గౌడ్, ఆవుల రాముడు, కల్లు రంగడు, కత్తి గోవిందు , బొట్టు వెంకటేష్ ,కత్తి బాలు పోతుగల్లు స్వాములు గౌడ్ పాల్గొన్నారు.

రైతులకు సులువైన సేవలు అందించాలి : ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్ : రైతులకు అందుబాటులో ఉండి సులువైన సేవలు అందించాలని ఎఒ మల్లేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం బ్రాహ్మణ దొడ్డి, రైతుభరోసా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి సిబ్బంది పనితీరును రైతుల ద్వారా అడిగితెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఇక్కడే ఈ నెల 11 వరకు మాత్రమే ఇకెవైసి గడువు ఉందని రైతులు ఖరీఫ్ సాగులో తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు.

వివరాలు తెలసుకుంటున్న ఎఒ

ప్రజల ముంగిట వైద్య సేవలు

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి
- వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

ప్రజాశక్తి - కోసిగి

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటుతో ప్రజల ముంగిటకే వైద్య సేవలందుతున్నాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మండలంలోని వందగల్లు గ్రామంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను మంగళవారం వైసిపి మండల ఇన్‌చార్జీ మురళీమోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కోల్మాన్ పేట గ్రామంలో రూ.18 లక్షల 15వ ఆర్థిక సంఘం, ఎంపీ నిధులతో చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష, వై ఎపి నీడ్స్ జగన్, బస్సు యాత్ర వంటి కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై 2024 ఎన్నికల్లో జగనన్న సారథ్యంలో ప్రభంజనం సృష్టించాలని కోరారు. వందగల్లు సర్పంచి కాల్వ కోదండరామయ్య, కోల్మాన్ పేట సర్పంచి జి.జయరాం, డిఇ అశ్వత్థామ, ఎఇలు యుగంధర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఐరన్‌గల్లు శ్రీనివాసరెడ్డి, దశరథ్ రెడ్డి, జగదీష్ స్వామి, ఎన్.నాగరాజు, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, బుళ్లి నరసింహులు, మల్లికార్జున గౌడ్, కాల్వ లక్ష్మయ్య, ఎన్.నరసింహులు, జడ్ల అంజనయ్య, ఈరన్న, నేలకోసిగి లక్ష్మన్న, జి.హనుమంతు, ఉప్పలపాటి అర్జున్, అయ్యప్ప, సహదేవ, వి.రమేష్, ఎ.వెంకోబ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

పథకాలే వైసిపిని గెలిపిస్తాయి...

- మున్సిపల్ చైర్మన్ శాంత, వైసిపి నాయకులు జయమనోజ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత, వైసిపి ఇన్‌చార్జీ వై.జయ మనోజ్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. వార్డు ఇన్‌చార్జీ జ్యాలర్‌తో కలిసి ఇంటింటి తిరుగుతూ వార్డులోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు మంచి చేయాలనే ప్రభుత్వంతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పిస్తూ మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, సన్నీ, కౌన్సిలర్ సురేష్, రహీం, మధు, దుర్గప్ప, మల్లేకర్ గోవిందు, ధనుష్, సునాక్, అరుణ్, సందీప్, రితు సింగ్, భద్ర, అమీత్, విద్యుత్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు చిరు నాయక్, నాగభూషణ్ గౌడ్, ఉస్మాన్ ఉన్నారు.

వలస నివారణ, నీటి, భూ సంరక్షణే ముఖ్యం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

వలస నివారణ, నీటి, భూసంరక్షణ ముఖ్యమని కోర్సు డైరెక్టర్ సుజాత తెలిపారు. మంగళవారం బనవాసి సిఎల్ఆర్‌సి కార్యాలయంలో ఎమ్మిగనూరు, ఆదోని క్లస్టర్లలో పని చేస్తున్న ఉపాధి సిబ్బంది ఎపిఒలు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. కోర్సు డైరెక్టర్ సుజాత ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు యుగంధర్, మహేందర్ శిక్షణ ఇచ్చారు. 2024-25 సంవత్సరానికి ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికీ పని కల్పించాలని తెలిపారు. వారు వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లకుండా నివారించడానికి, భూ సంరక్షణ, నీటి సంరక్షణ, మొక్కలు పెంపుదల తదితర పనులను 100 రోజులు కల్పించాలని చెప్పారు. క్లస్టర్ ఏపీడీలు లోకేశ్వర్, అల్లిపీరా, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

సామాజిక స్పృహలోనూ ముందు : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సామాజిక స్పృహ లోనూ యుటిఎఫ్ ముందుం టుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిలో కార్యాలయంలో విధులు అకౌంటెంట్‌గా నిర్వహిస్తున్న రమణ మృతి చెందడంతో యుటిఎఫ్ డివిజన్ నాయకుల సహాయ, సహకారాలతో ఉపాధ్యాయుల నుంచి సేకరించిన దాదాపు రూ.73 వేలను మంగళవారం మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థిక సహాయం చేయాలన్న యుటిఎఫ్ పిలుపు మేరకు ఉపాధ్యాయులు స్పందించారని తెలిపారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు వై.రామాంజనేయులు, జిల్లా ఆడిట్ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ... సమగ్ర శిక్షలో పని చేస్తూ మృతి చెందిన రమణ కుటుంబానికి రావాల్సిన రూ.2 లక్షలను వెంటనే మంజూరు చేసి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. సీనియర్ నాయకులు పాపయ్య, కృష్ణ మూర్తి అభినందనలు తెలిపారు. జిల్లా ఆడిట్ సభ్యులు మల్లికార్జున, సీనియర్ నాయకులు సునీల్ రాజ్ కుమార్, నరసయ్య గౌడు, బసప్ప, రంగన్న, జంబులింగయ్య, బాలాజీ రావు, లింగన్న పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అంద జేస్తున్న నాయకులు

సాగు, తాగునీటితో జీవనోపాధి

- ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు
- రెండో రోజూ పాదయాత్ర

ప్రజాశక్తి-ఆలూరు

వేదవతి రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తే సాగు, తాగునీరు లభించి, జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజానీకానికి జీవనోపాధి ఉంటుందని ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు తెలిపారు. ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రైతు పాదయాత్ర మంగళవారం రెండోరోజు నెరణికి తండా నుంచి కరడిగుడ్డం, హులేబీడు, తుంబలబీడు, పెద్ద హోతూరులో బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రాంతంలో నీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు లేకపోవడంతో చదువుకున్న యువత ఉపాధి కోసం పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణకు వెళ్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు హామీలకే పరిమితి అవుతున్నారని మండిపడ్డారు. ఆలూరు ప్రాంతానికి టమోటా జ్యూష్ ఫ్యాక్టరీ, జింకల పార్కు రైతులకు కలగానే మిగిలిందని తెలిపారు. ఎన్నికల సమయంలోనే పాలకులకు ప్రజలు గుర్తుకొస్తారని, తర్వాత స్వంత ప్రయోజనాలకు పాటు పడే నాయకులను ప్రశ్నించి హక్కులను కాపాడుకొందామని కోరారు. ప్రభుత్వానికి, పాలకులకు కనువిప్పు కలిగించేలా నేడు ఆలూరు తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాలో రైతులు, యువత, విద్యార్థులు, వివిధ కార్మిక సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి, రైతుసంఘం హాలహర్వి, దేవనకొండ మండల కార్యదర్శులు ధనుంజయ, సూరి, సిఐటియు నాయకులు కృష్ణ, షాకీర్, ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్ధన్, మైనా, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు, గిరి, రవి, బసవరాజు, రైతులు పాల్గొన్నారు.

పాదయాత్రలో మాట్లాడుతున్న వెంకటేశులు

ఎసిబి దాడులతో
మున్సిపల్ కార్యాలయం నిశ్శబ్దం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేపట్టడంతో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. సోమవారం ఎసిబి డీఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో అధికారుల బృందం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసినట్లు తెలిసింది. సస్పెన్షన్‌కు గురైన టీచర్ శ్రీనివాసులు నాన్ డ్రాల్ సర్టిఫికెట్ కోసం మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డిని ఇటీవల సంప్రదించారు. శ్రీనివాసులు పలు ఆరోపణలు ఎదుర్కొంటూ సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసి కూడా లంచం డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమంటూ పలువురు పేర్కొంటున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నడూ లేనివిధంగా ముగ్గురు ఉద్యోగులను ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.30 వేల నగదు స్వాధీనం చేసుకొని పలు రికార్డులను తనిఖీ చేసినట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయంలో చిన్న పనికి కూడా డబ్బులు అడుగుతున్నారని, ఇప్పటికైనా అలాంటి వారు మారాలని పేర్కొంటున్నారు. ఉద్యోగులైన తల్లిదండ్రులు, భర్త చనిపోయిన వారి స్థానంలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందిన వారే ఎక్కువగా డ్యూటీ చేస్తున్నారు. అలాంటి వారు కూడా సాటి ఉద్యోగుల పట్ల కనికరం చూపకుండా లంచానికి అలవాటు పడడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్తు కోల్పోయిన ఇద్దరు ఉద్యోగులు

మేనేజర్ విజయభాస్కర్ రెడ్డికి అసిస్టెంట్లుగా ఉన్న కృష్ణ చరణ్, మహాలక్ష్మిలు ఇంకా ప్రొబిషన్ పీరియడ్‌లోనే ఉన్నారు. అంతలోనే 'బాస్' మాట మీరలేక ఎసిబి వలకు చిక్కారని ఉద్యోగులు చెబుతున్నారు. శానిటేషన్, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల్లో కూడా చేతివాటం నడుస్తోందని పురవాసులు చెబుతున్నారు. ఎసిబి అధికారులు నిఘా ఉంచాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సాగునీరందించి ఆదుకోవాలి

- డిఇని నిలదీసిన రైతులు

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర దిగువ కాలువ కింద సాగు చేసిన పంటలకు సాగునీరందించి ఆదుకోవాలని తుంగభద్ర దిగువ కాలువ డిఇ మహ్మద్ సైఫుల్లాను రైతులు నిలదీశారు. మంగళవారం మండలంలోని బంటకుంట, సులేకేరి, మధిర, పొదలకుంట, హాల్వి గ్రామ రైతులు సమస్యను ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నీటి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని తుంగభద్ర దిగువ కాలువ అధికారులను ఆదేశించడంతో ఎల్ఎల్‌సి డిఇ మంగళవారం చివరి ఆయకట్టు పొలాలను పరిశీలించారు. ఆయా గ్రామాల రైతులతో నీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ... పత్తి, మిరప పంటలు సాగు చేసినట్లు తెలిపారు. ఎకరాకు పత్తికి రూ.40 వేలు, మిరపకు రూ.80 వేలు పైగానే పెట్టుబడులు పెట్టామని చెప్పారు. చివరి ఆయకట్టు కావడంతో సాగునీరు రావడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. పంట పొలాలకు సాగునీరందకపోతే ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. సాగునీరందించి ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలు విన్న డిఇ మహ్మద్ సైఫుల్లా మాట్లాడుతూ... రైతులందరికీ సాగునీరందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు కూడా సహకరించాలని పేర్కొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న రైతులు

పగలే 9 గంటల విద్యుత్ ఇవ్వాలి : రైతుసంఘం

ప్రజాశక్తి -పెద్దకడబూరు

రైతులకు పగలే ప్రభుత్వం 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం తాలూకా కార్యదర్శి బాబు ఆంజనేయ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేళాపాల లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు పగలే విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

పేదలందరికీ రక్ష.. 'సురక్ష'... : ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని సజ్జలగుడ్డం గ్రామ సచివాలయంలో సర్పంచి జలవాడి నర్సమ్మ అధ్యక్షత ఇఒఆర్‌డి అరుణ్ రషీద్ ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మండల ఇన్‌చార్జీ మురళీమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు ప్రతి ఇంటికీ వెళ్లి వ్యక్తిగత ఆరోగ్య వివరాలను సేకరించి, ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 453 మందికి డాక్టర్లు ప్రవల్లిక, భాగ్యలక్ష్మి నేతృత్వంలో వైద్యసేవలు అందించినట్లు డాక్టర్లు మనోజ్ కుమార్, అభిరూప్ తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కాత్యాయని ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్ చూపిస్తూ, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, ఇతర పోషకాల గురించి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, ఐరన్‌గల్లు శ్రీనివాస రెడ్డి, దశరథ్ రెడ్డి, ఎన్.నాగరాజు, జగదీష్ స్వామి, సౌకత్ అలీ, హోళగుంద కోసిగయ్య, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, బుళ్లి నరసింహులు, మల్లికార్జున గౌడ్, లంకారెడ్డి, జెకె.మల్లయ్య, ముక్కిరయ్య, జి.వెంకటేష్, జాంబవంత, పురుషోత్తం, ఎల్లప్ప పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం ఏరూరు గ్రామంలో సర్పంచి వెంకటలక్ష్మి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి జయరాం నాయక్, డాక్టర్ జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. కర్నూలు గౌరీ గోపాల్ ఆస్పత్రి నుంచి వచ్చిన ఆంజనేయులు, కీర్తి ప్రియ, మురళీమోహన్, ఆలూరు శేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య చికిత్సలు, మందులు అందించడం ద్వారా మహిళలు, పురుషులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని సర్పంచి వెంకటలక్ష్మి, భర్త సేనాపతి తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఎంపిడిఒ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు, మహిళా సంరక్షకులు సుమలత, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, ఎఎన్ఎంలు సువర్ణ, పార్వతి పాల్గొన్నారు. **ఆస్పరి** మండలం ముత్తుకూరు గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ఎంపిడిఒ రాణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచి తోయాక్షప్ప, డాక్టర్ రఘురాం రెడ్డి, సైకాలజిస్ట్ గీతావాణి, డాక్టర్లు దుర్గాబాయి, మహేష్, పంచాయతీ కార్యదర్శులు జంప్ల నాయక్, దివ్యశ్రీ, విఆర్ఒ హరికృష్ణ, ఎఎన్ఎం వరలక్ష్మి, వైసిపి నాయకులు వేణు పాల్గొన్నారు. **గోనెగండ్ల** మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను నిర్వహించారు. తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా మలేరియా నివారణాధికారి డాక్టర్ నూకరాజు, సర్పంచి రంగారెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బాబు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి టి.వెంకటేష్, వైద్యులు రవళి, రుక్సానా, అపర్ణ, సింధూర పాల్గొన్నారు.

ఆస్పరిలో గర్భిణులను పరీక్షిస్తున్న డాక్టర్ గీతావాణి

పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

రేషన్.. పరేషాన్...

- పూర్తి కాని రేషన్ బియ్యం పంపిణీ
- సర్వర్ సమస్యతో లబ్ధిదారులకు ఇబ్బంది

ప్రజాశక్తి - కౌతాళం

ప్రతినెలా 1వ తేదీ వచ్చిందంటే జీతాల కోసం ఎదురుచూసే ఉద్యోగులు ఉన్నారు. వారితోపాటు పింఛన్ల కోసం ఎదురుచూసే పెన్షన్ దారులూ ఉన్నారు. అంతకంటే ముఖ్యమైన రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే పేదలు కూడా ఉన్నారు. ఈ నెల 1 నుంచి 15లోపు రేషన్ బియ్యం పంపిణీ పూర్తి చేయాల్సి ఉంది. కౌతాళం మండలంలో 30 గ్రామ పంచాయతీల్లో 48 చౌక దుకాణాల ద్వారా ప్రతినెలా 24,319 రేషన్ కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈనెల 10 దాటినా 50 శాతం బియ్యం పంపిణీ పూర్తి కాలేదు. సర్వర్ సమస్య తలెత్తడంతో గత నాలుగు రోజుల నుంచి ఇంటింటికీ బియ్యం పంపిణీ చేసే వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. సకాలంలో బియ్యం పంపిణీ కాకపోవడంతో పేదలు ఆందోళన చెందుతున్నారు. అనేక కుటుంబాలు ఈ రేషన్ బియ్యంపై ఆధారపడి ఉన్నాయి. బయట మార్కెట్‌లో బియ్యం కొనాలన్నా వాటి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ప్రజలు రేషన్ బియ్యం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

12న రాష్ట్రస్థాయి సదస్సు

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

'రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు'పై ఈనెల 12న కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు రాముడు, అబ్దుల్లా కోరారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు అనేక కష్టనష్టాల మధ్య వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని కోరారు. సిపిఎం నాయకులు రాజు, సురేష్, హరి, రామన్న, ఎల్లప్ప పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమికొట్టండి

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి
- భూ కబ్జాలు మానుకోవాలని ఎమ్మెల్యేకు హితవు
- టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రానికి పట్టిన 'జగన్' అనే దరిద్రాన్ని ఓటు హక్కుతో తరిమికొట్టాలని టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అధ్యక్షతన 31వ రోజు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాల్లేక, పంటలు పండక ప్రజలు వలసలు పోతున్నారని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టడం లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూ కబ్జాలు మానుకోవాలని, భూ తగాదాలను సామరస్యంగా పరిష్కరించి కుటుంబాలకు అండగా ఉండాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో టిడిపిదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బూదూరు మల్లికార్జున రెడ్డి, గోపాల్ రెడ్డి, పెద్దకడబూరు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, అశోక్ రెడ్డి, క్లస్టర్- 5 ఇన్‌ఛార్జీ కృష్ణా రెడ్డి, చిన్నభూంపల్లి నరసింహులు, ఉసేని, ఐరన్‌గల్ శివ, రామచంద్ర, పెద్దభూంపల్లి జనార్ధన్, ఆంజనేయులు, రామకృష్ణ, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచి రామయ్య, గుండేష్, ఉసేని, రంగారెడ్డి, గోపాల్, నర్సిరెడ్డి, రామాంజినేయులు, సజ్జలగుడ్డం నరసింహులు, మాజీ సర్పంచి మల్లికార్జున, బసవరాజు, జంపాపురం నర్సిరెడ్డి, పల్లెపాడు మాజీ సర్పంచి చంద్ర, నర్సయ్య, పెద్దలక్ష్మన్న, చింతకుంట అంపయ్య, మారెయ్య, గవిగట్టు ఈరయ్య, గుడాల ఈరయ్య, వగరూరు అబ్దుల్, గోపాల్, ఉలిగయ్య, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, యోబు, రాజు, ఐ టిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ, హనుమంతు, బసవరాజు పాల్గొన్నారు. సామూహిక రిలే నిరాహార దీక్షకు కర్ణాటక భక్తులు సంఘీభావం తెలిపారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వచ్చిన కర్ణాటక రాష్ట్రం నంజనగూడకు చెందిన యువకుడు ప్రదీప్‌తో కలిసి ముగ్గురు సంఘీభావం తెలిపారు. అలాగే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టారని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి శ్రీమఠం ప్రధాన ఆర్చి వరకు తెలుగు యువత జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి ఆధ్వర్యంలో కరపత్రాలను పంచారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బాబు కోసం మేము సైతమంటూ క్లస్టర్ సభ్యులు హనవాళ్ మాబాష, పెద్దహరివాణం బసవరాజు, దొడ్డనకేరి వీరేంద్ర, సలకలకొండ ప్రతాప్ రెడ్డి, అంజి, రవి, సాధుల్లా, లక్ష్మీనారాయణ, సజ్జాద్, ఈరన్న సంఘీభావంగా దీక్షల్లో కూర్చున్నారు. వైసిపి ప్రభుత్వంలో నీరు, నిధులు, నియామకాలు గాలికి వదిలేశారని విమర్శించారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేదే లేదన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి నాయకులు రామస్వామి, అప్సర్ బాష, అల్తాఫ్, ఇంతియాజ్, రంగస్వామి నాయుడు, శ్రీనివాస్ ఆచారి, అరెకల్ రామకృష్ణ, దొడ్డనకేరి శివప్ప, సోమనాథ్, అమర్, ప్రకాష్, కృష్ణారెడ్డి, లోకనాథ్ రెడ్డి, రంగన్న, విరుపాక్షి, వీరేష్, నాగరాజ్, ఎల్లప్ప, మల్లికార్జున, జగదీష్, జయ కుమార్, శేషారెడ్డి, సాదాపురం శేఖర్, అయ్యన్న, సుబ్బు ఉన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో 'డోర్ టు డోర్' కరపత్రాలు పంపిణీ చేస్తూ 'బాబుతో నేను' నిర్వహించారు. నాగలాపురం మాజీ సర్పంచి కురువ లింగన్న, టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్ నిర్వహించారు. నాయకులు సాంబగల్ ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, నారాయణపురం షాషావలీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, ఇస్మాయిల్ బాష, రాముడు, సలకలకొండ శీను, మదిరే గోవిందు, షేకన్న, తిమ్మప్ప, పరమేష్, పకీరప్ప పాల్గొన్నారు. అలాగే టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. పట్టణంలోని మంగళ ఆంజనేయస్వామి దేవాలయం లైన్‌లోని వివిధ షాపుల్లో సంతకాల సేకరణ చేపట్టారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, బీసీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, సాధిక్ వలీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె రామకృష్ణ, రాఘవరెడ్డి, వసీం, వెంకటప్ప గౌడ్, నాగిరెడ్డి, వేమన్న, రాము, వీరేష్, లక్ష్మీ కాంత్ రెడ్డి ఉన్నారు. **నందవరం**లోని తుంగభద్ర నదిలో 100 మందికి పైగా టిడిపి నాయకులు జలదీక్ష చేపట్టారు. మండలంలోని నాగలదిన్నె గ్రామంలో తుంగభద్ర నదిలో అర్ధ నగ్నంగా దీక్ష చేశారు. సీనియర్ టిడిపి నాయకులు ఈరన్న గౌడ్, గురురాజ్ దేశాయి, నాగరాజ్ గౌడ్, ఖాసీం వలీ, టిడిపి కన్వీనర్ చిన్న రాముడు, నాయకులు గోపాల్, చంద్ర, రామకృష్ణా రెడ్డి, బాలరాజు, రామన్న గౌడ్, షరీఫ్, దావీదు, వీరేష్, మిట్టా సోమాపురం వీరేష్, ఆదిశేషు, ఈరన్న, ఉరుకుందు, కొండయ్య, నరసన్న, వలీ, ప్రభాకర్, తులసీరామ్ పాల్గొన్నారు.

ఆదోనిలో దీక్ష శిబిరానికి తరలి వస్తున్న మీనాక్షి నాయుడు, నాయకులు


మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి


నందవరంలో జలదీక్ష చేస్తున్న టిడిపి నాయకులు

మారుమూల గ్రామ విద్యార్థిని
అమెరికా వెళ్లి రావడం గొప్ప విషయం

- ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్

ప్రజాశక్తి - ఆదోని

కర్ణాటక సరిహద్దు మారుమూల గ్రామ విద్యార్థిని శివలింగమ్మ ప్రభుత్వ ప్రోత్సాహంతో అమెరికా వెళ్లి రావడం గొప్ప విషయమని ప్రముఖ పారిశ్రామిక వేత్త, బిజెపి రాష్ట్ర నాయకులు విట్టా రమేష్ తెలిపారు. కౌతాళం మండలం పొదలకుంట గ్రామానికి చెందిన సోమనాథ్, గంగమ్మల చిన్న కుమార్తె శివలింగమ్మ ఇటీవల అమెరికా వెళ్లొచ్చి ముఖ్యమంత్రి చేత ప్రశంసలు అందుకున్నారు. మంగళవారం స్థానిక భీమాస్ హాలులో ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. విట్టా రమేష్ ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. అమెరికా వెళ్లాలంటే కోటీశ్వర్లు అయి ఉండాలనేది గతంలో మాట అని, ప్రస్తుతం ప్రతిభ ఉంటే చాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అనేక స్కిల్స్ ఉన్నాయని, ప్రదర్శించుకోవడానికి సరైనా వేదిక లేక శివలింగమ్మ లాంటి ప్రతిభ కలిగిన అనేక మంది పేద విద్యార్థులు మెరుగైన అవకాశాలకు నోచుకోలేకపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన అవకాశాలను మరెందరో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు అందిపుచ్చుకోని చదువులో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువా, పూలమాల వేసి శివలింగమ్మ, తండ్రి సోమనాథ్‌ను విట్టా రమేష్ సన్మానించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసవరాజ్ మాట్లాడుతూ... పేద విద్యార్థుల కోసం విదేశీ విద్య దీవెన పేరుతో ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలిపారు. తమ అన్న కుమార్తె ఇలాంటి అరుదైన అవకాశం అందిపుచ్చుకొని సొంత ఊరికి, జిల్లాకే కాకుండా తమ కుటుంబానికి గౌరవం తీసుకొచ్చిందని కొనియాడారు. అనంతరం డివిజన్ కార్యదర్శి మునెప్ప, ట్రెజరరీ సుధాకర్, మల్లికార్జున, సభ్యులు రమేష్ రెడ్డి, ప్రజాశక్తి జిల్లా ఇన్‌ఛార్జీ రాజులు శాలువా, పూలమాల వేసి శివలింగమ్మను సన్మానించారు. మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్స్ ఉసేని, మౌలాలి, గోవర్ధన్, బసవరాజు, హరి కేక్ కట్ చేసి, శాలువా, పూలమాలతో శివలింగమ్మకు అభినందనలు తెలిపారు. రంజాన్, భగవాన్ స్వామి, నౌనేపాటి, మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థిని శివలింగమ్మను సన్మానిస్తున్న నాయకులు

మొక్కలు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధి శరణ్య

పండ్ల మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో 'సే ట్రీస్' సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 64 మంది రైతులకు 25 వేల పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. మామిడి, బత్తాయి, జామ, ఉసిరి, అవకాడ్, దానిమ్మ, అంజూర, సీతాఫలం, టెంకాయ, టేకు, మహాగని, ఎర్రచందనం తదితర పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 'సే ట్రీస్' సంస్థ ప్రతినిధి శరణ్య మాట్లాడారు. రైతులు బహుళ అంతస్తుల పండ్ల తోటలు వేసి వాటి ద్వారా అధిక లాభాలు పొందడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. రైతులు పండ్ల తోటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచాలని సూచించారు. అనంతరం గతేడాది నాటిన పండ్ల తోటలను సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ యూనిట్‌ను పరిశీలించారు. వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ... రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సే ట్రీస్ సంస్థ 150 ఎకరాలకు మొక్కలు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ, రిసోర్స్ పర్సన్ చింతమాను రవికుమార్, ఫీల్డ్ రిసోర్స్ పర్సన్ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు టిడిపి పరామర్శ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని చిన్నకడబూరు గ్రామానికి చెందిన రామలక్ష్మణ్, కంపాడు వీరమ్మను తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనారోగ్య విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు దశరథ రాముడు, ఎంజి.నరసన్న, చుక్కా నరసన్న, డోలు రామాంజి, బొగ్గుల నరసన్న, హనుమంతు, గురునాథ్ పాల్గొన్నారు.

ఘనంగా రుద్ర గౌడ్ పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. డాక్టర్ గౌడప్ప గౌడ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున ఆయన అభిమానులు రక్తదానం ఇచ్చారు. పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు ఆయనకు పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా రుద్ర గౌడ్ మాట్లాడారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు అసెంబ్లీ సీట్ కేటాయిస్తే వైసిపి కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సహకారంతో పోటీ చేస్తానన్నారు. డాక్టర్ నవీన్, ఎక్బాల్, తెలుగు రాముడు, టీస్టాల్ చంద్ర, బడ్డప్ప, కౌన్సిలర్లు ఇస్సాక్, శివకుమార్, మాజీ కౌన్సిలర్ బుట్టా రంగయ్య, వైసిపి నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'ఉరుకుంద' బాలిక

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని ఉరుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సునీత దేవి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని పై ఇంటి లలిత ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, పిఇటిలు ఈరన్న, రమేష్ అభినందించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని ఆకాంక్షించారు.


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI
O.S No. 12 OF 2021

BETWEEN:-
Mrs A Shashikala W/o A Vijaya Bhaskar, aged about 51 years, Hindu, House wife, resident of D.No 1/1262, Geeta Nagar, Yemmiganur - 518360, Kurnool District, A.P, Aadhar No 2177 2472 7068
Mob No: 9440362033. ...PLAINTIFF

AND

Mr Pujari Venkata Sainath S/o Pujari Satyanarayana, aged about 30 years, Hindu, Occ: Land lord resident of D.No 2/94, Vemugodu Village, Gonegandla Mandal, Kurnool District, A.P. Mob No: 99848764814 ...DEFENDANT.

SUMMONS

To
Mr Pujari Venkata Sainath S/o Pujari Satyanarayana, aged about 30 years, Hindu, Occ: Land lord resident of D.No 2/94, Vemugodu Village, Gonegandla Mandal, Kurnool District, A.P, Mob No: 99848764814

Whereas the above named plaintiff has got a suit filed for Specific Performance of agreement of sale against you the defendant herein.

The matter stands posted to 16.10.2023 as such your are hereby summoned to appear before the Court of II ADDITIONAL DISTRICT JUDGE KURNOOL AT ADONI on the said day either in person or through pleader to answer all material questions relating to the above suit and in the event of your failure to appear on16.10.2023 at 10:15 A.M you will be Set Ex-Parte and further you are hereby directed to file written statement within 30 days of service of this summons in your defense and to produce on the said day all the documents in your possession before the Honourable Court or power upon which you base your defense or rely upon.

Advocate for the Plaintiff
(Alhaj A Mansoor Ahmed)

ప్రజాశక్తి
బుధవారం 11 అక్టోబర్ 2023
5
నంద్యాల

జగనన్న కాలనీని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

కాయ్ రాజా.. కాయ్..

- జోరందుకున్న బెట్టింగ్ పర్వం - ఆర్థికంగా నష్టపోతున్న యువత

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రపంచకప్ సీజన్ వచ్చిందంటే యువతలో జోరు అంతా.. ఇంతా కాదు. ఆ జోరును బెట్టింగ్ బుకీలు క్యాష్ చేసుకుంటున్నారు. మ్యాచ్‌లో సాగే బంతిబంతికీ పందేలు కాస్తున్నారు. ప్రస్తుతం ఐపిఎల్ ప్రారంభం రోజున కొన్ని ప్రాంతాల్లో మాత్రమే మొదలైన క్రికెట్ బెట్టింగ్ ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ ఊపందుకుంది...

తొలుత క్రికెట్ అంటే మానసికోల్లాసం కోసం, క్రీడా స్ఫూర్తి కోసమే ఆడేవారు. నేడు అది జూద క్రీడగానూ మారిపోయింది. గతంలో పట్టణాలకే పరిమితమైన 'బెట్టింగ్ ఫీవర్' నేడు మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాలకూ విస్తరించింది. వ్యవహారమంతా సెల్‌ఫోన్లలోనూ, ఆన్‌లైన్లలోనే సాగుతోంది. ప్రత్యేకంగా సెల్‌ఫోన్లు కొనుగోలు చేసుకుని తమ పేర్లతో లేని సిమ్ కార్డులను యువత బెట్టింగ్ కోసం వినియోగిస్తున్నారు. రూ.100 కాస్తే రూ.150, రూ.200 ఇస్తామంటూ బుకీలు ఆశ చూపి యువతను బెట్టింగ్ ఊబిలోకి లాగుతున్నారు. దాంతో యువత బెట్టింగ్‌లో బిజీబిజీ అయిపోయారు. మ్యాచ్ మొదలవడానికి రెండు, మూడు గంటల ముందే వాట్సప్, మెసేజ్, ఫోన్ కాల్స్, ఇంటర్నెట్‌లో యువత బెట్టింగ్‌ను హోరెత్తిస్తున్నారు. చివరికి సర్వం కోల్పోయి వీధిన పడుతున్నారు. మ్యాచ్ ముగిశాక నగదు పంపిణీలో తేడాలు వస్తుండడంతో విద్యార్థుల్లోనూ, యువతలోనూ గొడవలు తలెత్తి పోలీసు స్టేషన్లలో పంచాయితీల వరకూ వెళ్తుండడం గమనార్హం. బెట్టింగ్ ద్వారా రాష్ట్రంలో రోజుకు రూ.కోట్లు చేతులు మారుతోంది. సాయంత్రమైతే చాలు గ్రామాల్లో ఇదే చర్చ జరుగుతోంది. 'ఈ రోజు ఏ జట్ల మధ్య మ్యాచ్ ఉంది. ఎవరెవరు ఆడుతున్నారు. ఏ జట్టుపై పందెం కాయాలి. ఎంత కాస్తే మనకెంత వస్తుంది' అంటూ యువత ఫోన్లలో సంభాషణలు సాగిస్తున్నారు. పాఠశాల విద్యార్థుల మొదలు వృద్ధుల వరకూ అందరూ ఈ బెట్టింగ్ వ్యవహారంలో పాలుపంచుకుంటున్నారు. మ్యాచ్ ఎవరు గెలుస్తారనే పందెంతో పాటు టాస్ ఎవరు గెలుస్తారన్నదీ నేడు పందెంగా మారిపోయింది. ఈ బంతికి ఎంత స్కోర్ కొడతారనే పందెమూ నేడు అధికంగా సాగుతోంది. తెలియని అమాయక యువత అదృష్టం ఉంటే రూ.లక్షలు సంపాదించుకోవచ్చనే క్షణికావేశంతో బెట్టింగ్ వేసి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రధాన ప్రాంతాల్లో ఉండే బెట్టింగ్ బుకీలు ఆయా ప్రాంతాల వారీగా మధ్యవర్తులను నియమించు కుని వారి ద్వారా బెట్టింగ్ తతంగాన్ని నడిపిస్తున్నారు. స్ట్రైట్, రైసింగ్, 30, 50, ఎస్, ఓకే, డన్ వంటి కోడ్‌లను ఉపయోగిస్తూనే ఈ బెట్టింగ్ అంతా సాగుతోంది. కర్నూలు, ఆదోని, నంద్యాల పట్టణాల్లో లాడ్జీలలో ఈ బెట్టింగ్ తంతు సాగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో స్కూళ్ల మైదానాల్లో సాయంత్రం పూట యువత చేరి బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. క్షేత్రస్థాయిలో పోలీసులు బెట్టింగ్‌కు పాల్పడుతున్న యువతకు కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా ఎక్కడా కనిపించడం లేదు. బెట్టింగ్ ద్వారా ఓ వైపు బుకీలు రూ.లక్షలు, రూ.కోట్లలో సంపాదిస్తుంటే యువత మాత్రం అప్పు చేసి మరీ బెట్టింగ్ కాస్తూ ఆర్థికంగా చితికిపోతున్నారు. ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయి.

ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు నిర్మించాలి

- జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ గోడలను నిర్మించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని కొణిదెల రోడ్డు సమీపంలో ఉన్న జగనన్న కాలనీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఖాళీ స్థలంలో మొక్కలను నాటించాలని, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ నివసించే ప్రతి ఇంటికి రేషన్ సౌకర్యాన్ని ఇక్కడే కల్పించాలని డిప్యూటీ తాసిల్దార్‌కు సూచించారు. మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారుల నంబర్స్, సెంటర్ డిపార్ట్మెంట్ వారి నంబర్స్, వీఆర్వోల పలు అధికారుల ఫోన్ నెంబర్స్‌ను ప్రజలకు అందుబాటులో ఉండేలా డిస్‌ప్లే చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ కిషోర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం నందికొట్కూరు తాసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.

గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కాటం ప్రకాష్

ప్రజాశక్తి - పాములపాడు

గ్రంథాలయ భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి కాటం ప్రకాష్ తెలిపారు. మంగళవారం పాములపాడులో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్న గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేసి సంతకాల రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది గ్రంథాలయానికి వస్తున్నారని గ్రంథాలయ అధికారి కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నూతన భవనం నిర్మించాక మరింత సౌకర్యంగా విశాలంగా ఉంటుందని, పాములపాడు మండల ప్రజలకు యువకులకు విద్యార్థులకు గ్రంథాలయ సేవలు మెరుగుగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం, పుస్తకాలను, పేపర్లను రేకులలో మంచి ఫైలింగ్ చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పరిశీలిస్తున్న కార్యదర్శి కాటం ప్రకాష్

విఓఎల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

- కలెక్టరేట్ వద్ద 36 గంటల నిరసన దీక్ష - మొదటి రోజు వంటావార్పు కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విఓఎల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయకపోతే వైసిపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం హెచ్చరించారు. ఎపి వెలుగు విఓఎ (యానిమేటర్స్)ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నంద్యాల కలెక్టరేట్ ఎదుట 36 గంటల నిరసన దీక్షలు చేపట్టారు. మొదటి రోజు దీక్షలో భాగంగా వంటావార్పు కార్యక్రమం చేపట్టిన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వివోఏల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, తిరుపతయ్యలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వివోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా విఓఎల సమస్యలను పరిష్కరించాలని, రాబోయేది ఎన్నికల కాలమేనని గుర్తుపెట్టుకోవాలని, లేకుంటే వైసిపి ప్రభుత్వానికి విఓఎలంతా ప్రజలను ఐక్యం చేసి బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 36 గంటల దీక్ష అనంతరం స్పందించకపోతే అవసరమైతే చలో విజయ వాడకైనా, నిరవధిక సమ్మెకైనా సిద్ధమని హెచ్చరిం చారు. కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిబిఒహెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ. 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. విఓల మెర్జ్ ఆపాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం 5జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. వాలంటీర్ ఐడితో విఓఎతో పని చేయించరాదని అన్నారు. విఓఎ ఐడి ద్వారా పని చేయించాలన్నారు. 15 సంఘాల లోపు ఉన్న విఓఏలకు వేతనాలు చెల్లించాలని, విఓల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన విఓఏలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, వివోఏలు పాల్గొన్నారు.

36 గంటల ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటం

- సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం

ప్రజాశక్తి - ఆత్మకూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో సిఐటియు పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బ్రిటీష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేసి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి ఉద్యోగులకు భద్రతా లేకుండా చేస్తుందని తెలిపారు. నిత్యవసర వస్తువుల, సరుకుల ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, విద్యుత్ డిస్కములను ప్రైవేటుపరం చేయడం ద్వారా విద్యుత్ చార్జీలను భారీగా పెంచి వేస్తూ ప్రజలపై మోయలేని భారాలను వేస్తుందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బిజెపి విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ కుడిచేత్తో నవరత్నాలను ఇస్తూ ఎడమచేత్తో భారాల పేరుతో లాక్కుంటుందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రం ప్రతిపాదనకు వంత పాడుతుందని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులను తీసుకురావడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదన్నారు. అంగన్వాడీ, ఆశ, మున్సిపల్, మధ్యాహ్న భోజన, వెలుగు విఓఎ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయడం లేదని, కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేసి, కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రణధీర్, నాయకులు రాముడు, కలిముల్లా, సుబ్బయ్య, రైట్ బాషా, భారతి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసురత్నం

సిఎంకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

దసరా మహోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

ప్రజాశకి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంలో ఈ నెల 15 నుంచి 24 వరకు దసరా మహోత్సవాలు జరగనున్నాయి. సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రెడ్డివారి చక్రపాణిరెడ్డిలు కలిసి దసరా మహోత్సవాలకు ఆహ్వానించారు. సిఎంకు ఆహ్వానపత్రికతో పాటు ప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ స్పెషల్ సిఎస్ కరికాల్ వలవన్, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, శ్రీశైలం ఇఒ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపిపి చల్ల రాజశేఖర్ రెడ్డి

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - అవుకు

ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సబ్సిడీ విత్తన శనగలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చల్ల రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అవుకు పట్టణంలోని రైతు భరోసా కేంద్రం-2లో సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ పాల్గొని రైతులకు సబ్సిడీ విత్తన శనగలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

2.0 వర్షన్‌తో ఎలాంటి ఇబ్బందులు ఉండవు

- సబ్ రిజిస్టార్ అబ్దుల్ సత్తార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2.0 వర్షన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కమిషనర్, ఐజి రామకృష్ణ ఆధ్వర్యంలో డిఐజి రవీంద్రనాథ్ మంచి ఫలితాలు వచ్చే విధంగా ఈ 2.0 వర్షన్‌ను తయారు చేశారన్నారు. ప్రజలు ఆన్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతరుల మీద ఆధార పడాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తుదారుని ఆధార్ కార్డుతో లింకు చేయబడిన ఫోన్‌కు ఓటిపి రావడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. ఈ విధానం ద్వారా ఎలాంటి తప్పులు జరగవని, తప్పుడు డాక్యుమెంట్లు కూడా రావన్నారు. రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను రెండు లేక మూడు ఇంటికి తీసుకోవచ్చని దరఖాస్తుదారుని ఫోటో, ఐడి కార్డుతో సహా డాక్యుమెంట్ ఆన్లైన్లో వస్తుందన్నారు. కార్యాలయం దగ్గరికి వచ్చినప్పుడు ప్రజలకు అర్థం కాకపోతే తమను సంప్రదిస్తే సహకారం అందిస్తామన్నారు. వార్డు సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం జీవో జారీ చేసిందని, దీనివల్ల వార్డు సెక్రటరీల విలువ పెరుగుతుందని, సబ్ రిజిస్టార్ల విలువలు తగ్గుతాయన్న వదంతులు వస్తున్నాయని, వాటిని నమ్మవద్దన్నారు. ఎవరి విలువ వారికి ఉంటుందన్నారు. అధికారులు తప్పుడు ప్రచారం చేయకుండా మానుకోవాలన్నారు.



మాట్లాడుతున్న సబ్ రిజ్టార్

బస్సు జాతాను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూర్‌కు ఈ నెల 23వ తేదీన వచ్చే సిపిఎం బస్ జాతాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు కోరారు. మంగళవారం జూపాడుబంగ్లా మండలంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణంలో సిపిఎం నాయకుల సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, మండల నాయకులు ఎం.కర్ణ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రత్యేక హెూదా, వెనకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ అభివృద్ధికి నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తుందన్నారు. అయినా బిజెపి ప్రభుత్వాన్ని వైసిపి, టిడిపి, జనసేన ప్రశ్నించడం లేదనారు. పెంచిన ధరలు తగ్గించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు ఆత్మహత్యలు నివారించాలని, రుణమాఫీ చేయాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చట్టం అమలు చేసి రోజు కూలి రూ.600 ఇవ్వాలని, ఉపాధి 200 రోజులు పని దినాలు కల్పించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, ప్రభుత్వ రంగాలను కాపాడాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మిక చట్టాలను కాపాడాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం చేసేవరకు ఈ పాలక ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3 బస్సు జాతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నుతన శాఖను ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నరసింహ, ఏసన్న, శివ, ప్రసాద్, మౌలాలి, తిమ్మప్ప, శివ, మాభాష, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 13న నిర్వహించే జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 12 కంపెనీలలో పని చేయుటకు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువకులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాధ్యతగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రసూల్, ఏఈ సురేష్, ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.సుబ్బన్న, నాగవిగ్నేశ్వర్ రెడ్డి, సిఎస్‌సి కోఆర్డినేటర్ గోపీనాథ్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళా వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

కులగణన తీర్మానం పట్ల హర్షం : కాంగ్రెస్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశంలో బిసిలకు మద్దతుగా నిలబడి, కులగణన చేస్తామని సిడబ్ల్యూసిలో తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జె. లక్ష్మి నరసింహ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జె.లక్ష్మి నరసింహ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి బిసి ల మీద ప్రేమ ఉంటే వెంటనే రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, బలహీన వర్గాల సామాజిక న్యాయ ప్రస్థానంలో మరో ముందడుగు వేసిందన్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి కాంగ్రెస్ వైపు రావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు పఠాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి చింతలమోహన్ రావు, రాష్ట్ర స్పోకెన్ పర్సన్ ఉకొట్టు వాసు, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు నాగలింగం, పాణ్యం కో ఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు, స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మన్న, డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.శేఖర్, బాలకృష్ణ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

బాణ సంచా పేల్చి సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

కెవిపిఎస్ జెండావిష్కరణ

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కెవిపిఎస్ జెండాను మండల కార్యదర్శి జి.లింగస్వామి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకుడు రామదాసు మాట్లాడారు. ప్రభుత్వం ఎస్సి, ఎస్సి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చాలా అన్యాయం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో వ్యకాసం మండల కార్యదర్శి టి.ఓబులేసు, దానమయ్య, సుంకన్న, సుజ్ఞానం మద్దిలేటి, నారాయణ పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్లో కెవిపిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

హోటల్ రివ్యూల పేరుతో కొత్త దందా

- యువత అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

హోటల్ రివ్యూలు రాసి డబ్బులు పొందవచ్చనే పేరుతో ఇటీవల విశాఖపట్నంలో సరికొత్త సైబర్ క్రైమ్‌కు సైబర్ నేరగాళ్లు తెరలేపారని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలను ఆయన సూచించారు. ఒక్కొక్క రివ్యూకి రూ.150ల చొప్పున రోజుకి 25 రివ్యూలు రాసే టాస్క్ పూర్తి చేస్తే ఫలితంగా రోజుకి రూ.3750 డబ్బులను ఇస్తారని, ఇలా మొదటి 5 టాస్కులు ఫ్రీగా ఇచ్చి పూర్తయిన తర్వాత డబ్బులు పూర్తిగా ఇస్తారన్నారు. 6వ టాస్క్ నుండి ఎంట్రీ ఫీజు రూ.500 కట్టాలని, అదనంగా మరో 200 రూపాయలను వాలెట్‌కు జమ చేస్తామని చెప్పి రూ. 500 కడితే మిగతా రూ. 200 కలిపి మొత్తంగా వాలెట్లోకి యాడ్ చేస్తారన్నారు. ఈ ఎంట్రీ ఫీజుతో 10వ టాస్క్ వరకు పర్మిషన్ ఇచ్చి పది టాస్కులకు కూడా సంపాదించుకున్న డబ్బులను సక్రమంగా ఇస్తారని, 11వ టాస్క్ చేయుటకు ఎంట్రీ ఫీజును రూ. 5 వేలు వసూలు చేసి బాధితులను విఐపిలుగా ట్రీట్ చేస్తున్నామని నమ్మించి ఒక టెలిగ్రామ్ గ్రూప్‌లోకి యాడ్ చేస్తారని తెలిపారు. ఆ గ్రూపులో నువ్వు తప్ప మిగతా సభ్యులందరూ సైబర్ నేరగాళ్లు ఉంటారని, నమ్మించడానికి సైబర్ నేరగాల్లు ఒకరి తర్వాత ఒకరు డబ్బులు వచ్చాయని నిరంతరం మెసేజ్‌లు చేస్తుంటారని, అప్పటి నుండి టాస్కుల ద్వారా సంపాదించిన డబ్బునంత వాలెట్లోకి కలుపుతారే తప్ప విత్ డ్రా వాల్ ఆప్షన్ మాత్రం ఇవ్వరని, ఈ విధంగా క్రమక్రమంగా టాస్కుల ఎంట్రీ ఫీజు, జిఎస్టి, ప్రాసెసింగ్ ఫీజు వంటి పలు రకాల పేర్లతో రావాల్సిన డబ్బుల కంటే కొన్ని రెట్లు ఎక్కువ వసూలు చేస్తారని పేర్కొన్నారు. ఒకవేళ డబ్బులు కట్టకుండా ఉన్నా, వారు ఇచ్చిన టాస్కులు చేయకుండా ఉన్నా టెలిగ్రామ్ గ్రూపులోని మిగతావారు కాల్ చేసి టాస్క్ కంప్లీట్ చేస్తేనే అందరికీ డబ్బులు వస్తాయని, చేయకపోతే సమస్యకు నువ్వే కారణమవుతావంటూ బెదిరించి, మానసికంగా వేధిస్తారని, ఇలా ఒక్కసారి నమ్మి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నట్లయితే మానసికంగా, ఆర్థికంగా నిరంతరం వేధింపులకు గురి చేస్తూ బ్లాక్మెయిల్ చేస్తారని తెలిపారు. దయచేసి ఎవరూ కూడా ఇటువంటి వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికైనా గురయితే వెంటనే అప్రమత్తమై ధైర్యంగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ క్రైమ్ ఆఫీస్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జానకి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కొండపేటజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సమావేశంలో ఉపాధ్యాయులు లక్ష్మణామూర్తి, జరీనా బేగం, ప్రసాద్ రెడ్డి, ఖాద్రి, హనీఫ్, సంగయ్య, సుధాకర్, స్వర్ణలత, వరలక్ష్మి ,ఓబులమ్మ, రేణుకా దేవి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణ శివారులోనీ పెద్ద చింతకుంట సమీపంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలను శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, టిడ్కో డిఈ పవన్ కుమార్‌లకు పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 17న టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తికాని మౌలిక వసతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడ్కో ఏఈ వెంకట నాయక్, మున్సిపాలిటీ ఏఈ సురేంద్ర ఉన్నారు.

నేడు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ బి.రామరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను మరింతగా పెంపొందించేందుకు నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పోటీలు మూడు విభాగాలలో జరుగుతాయని, మొదటి విభాగం 1 నుండి మూడవ తరగతి వరకు వారికి నచ్చిన అంశంపై, 4 నుండి 7వ తరగతి వరకు పర్యావరణం-ప్రకృతి అంశంపై , 8 నుండి 10వ తరగతి వరకు మతసామరస్యం అంశాలపై చిత్రలేఖన పోటీలు మునిసిపల్ టౌన్ హాల్ నందు బుధవారం మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. అంతరం నాలుగు గంటల నుండి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి పి.సుధాకర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

ఆలయ పూజారి మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల : బేతంచెర్ల పట్టణం దుర్గా పేటలో వెలసిన సిద్ధప్ప గుడి (సిద్దేశ్వర స్వామి) ఆలయం పూజారి తంబళ్ల విశ్వనాథం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎండోమెంట్ బేతంచెర్ల ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ బుగ్గన విశ్వనాథరెడ్డి, సుబ్బారెడ్డి, శేఖర్‌లు మృతుడు విశ్వనాథం ఇంటికి చేరుకొని పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. దహన సంస్కారాలకు బాధిత కుటుంబానికి రూ. 10 వేలు అందజేశారు.

అనుమతి లేనిదే బోట్లు నడపరాదు : ఎస్ఐ

ప్రజాశక్తి - పగిద్యాల : శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణా నదిపై అనుమతి లేనిదే ఇంజన్ బోట్లను, మర బోట్లను నడపరాదని ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున మంగళవారం హెచ్చరించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్‌పై బోట్లు నడుపుతున్న ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై బోటుల ద్వారా అవలి వడ్డు తెలంగాణకు ప్రయాణికులను, ఇతర వాటినిఅనుమతి లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అందుబాటులో ఫైనల్ సీనియారిటీ జాబితా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : జిల్లా పరిధిలోని ఆదర్శ పాఠశాల (ఏపీ మోడల్ స్కూల్స్) లో పని చేస్తున్న టిజిటిలకు పిజిటిలుగా ప్రమోషన్లకు ఫైనల్ సీనియారిటీ జాబితాను సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబితా ప్రకారం సంబంధిత టిజిటిలు సర్వీసు రిజిష్టరు, ఒరిజనల్ సర్టిఫికెట్స్, 3 సంవత్సరాల యాన్యువల్ కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్స్‌తో మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, గాంధీ నగర్, యర్రముక్కపల్లి, కడపలో ఈ నెల 12న ఉదయం 10 గంటలకు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

ఘనంగా ములాయంసింగ్ యాదవ్ వర్ధంతి

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలో ములాయం సింగ్ యాదవ్ మొదటి వర్ధంతి వేడుకలను సమాజ్ వాది పార్టీ నాయకులు, బిసి సంఘం నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు సిద్ధపు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కురువ తిరుపాల్, దూదేకుల దస్తగిరి ,వడ్డెర గిడ్డయ్య, చాకలి రాజశేఖర్, కుమ్మరి హనుమంతు,

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిపల్లెలో బాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. టిడిపిని బలహీన పరిచేందుకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్రని ప్రజలకు వివరించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా టిడిపి విజయం ఆగదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పత్తి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని వీరాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి మండల నాయకులు శివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగ శేషన్న యాదవ్, చిన్న పుల్లారెడ్డి, పోత నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్లన్న, శంకర్, గ్రామ అధ్యక్షురాలు సరళ, ఐ టీడీపీ రాజశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చెన్నారెడ్డి, శంకర్ రెడ్డి, రాజు, ఎం.శంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, శంకర్ రెడ్డి, సుబ్బరాజు, సురేష్ రెడ్డి, లక్ష్మీ దేవమ్మ, లక్ష్మీ వెంకట లక్ష్మమ్మ పాల్గొన్నారు. **శ్రీశైలం :** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శ్రీశైలంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆయన మహానాడు సాక్షిగా ప్రకటించిన మిని మ్యానిఫెస్టోలోని ఆరు పథకాలను వివరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు కారణాలను ప్రజలకు వివరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడిపై సిఎం జగన్‌మోహన్ రెడ్డి కక్షసాధింపుతోనే అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించారని శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శివరామిరెడ్డి, సీనియర్ న్యాయవాది గోవింద రెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పగిడ్యాల :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని బీరవోలు బ్రిడ్జి వద్ద కెసి కెనాల్‌లో దిగి టిడిపి మండల నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చాకలి వెంకటేశ్వర్లు, లింగన్న, వెంకయ్య, విజయ్ చౌదరి, ఎల్లన్న, హనుమన్న, చిన్న వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, ముత్తు పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్టుపై వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

అదుపులో కణతి వేటగాడు

- పరారీలో నలుగురు

ప్రజాశక్తి - కొత్తపల్లి : మండలంలోని బలపాలతిప్ప గ్రామానికి చెందిన కణతి వేటగాని అదుపులోకి తీసుకున్నామని, మరో నలుగురు పరారైనట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి పట్టాభి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలపాలతిప్ప ఎర్రమఠం చెంచు గూడెంకు చెందిన ఐదు మంది వేటగాళ్లు కలసి బలపాలతిప్ప సమీపంలో ఉన్న కుంట వద్ద కణతిని వేటాడుతుండగా సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు దాడులు చేశారన్నారు. బలపాలతిప్పకి చెందిన బాలస్వామిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు వేటగాళ్లు పరారీ అయ్యారని చెప్పారు. ఆ ప్రదేశంలో కణతి చర్మం, 6 కేజీల మాంసం, రెండు బాణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారైన నలుగురు ఎర్రమఠం చెంచుగూడెంకు చెందిన నిమ్మల రాజు, గోపాల్, జానాలగూడెంకు చెందిన బయన్న, బలపాల తిప్ప నిమ్మల చిన్న బాలయ్యలను త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ అధికారి నాగేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - అవుకు : అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో ఉన్న నాపరాతి గనుల్లో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల మేరకు.. చెర్లోపల్లె గ్రామానికి చెందిన దూదేకుల బాలరాజు గనిలో అనిల్ (21) ట్రాక్టర్‌లో బండలను లోడ్ చేసుకుని గనిలో నుండి పైకి వస్తుండగా మరొక ట్రాక్టర్ పై నుండి గనిలోనికి ఎదురుగా వసూ తగలడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ అనిల్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం నంద్యాల శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించగా అనిల్ (21) కోలుకోలేక మృతి చెందాడు. మృతుడుకి ఇంకా వివాహం కాలేదు. తండ్రి చాకలి కొత్త రాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

వైసిపి నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని చెర్వుపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చిన్న హుస్సేనిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయమం అడిగి తెలుసుకున్నారు. తాము అన్ని అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, నాయకులు పుల్లయ్య, నాగయ్య, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగించరాదు

ప్రజాశక్తి - ఆత్మకూర్

మానసిక వికలాంగుల హక్కులకు భంగం కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని విధంగా చట్టం రూపొందించబడిందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి.తేజ సాయి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగుల హక్కులకు పరిరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉందని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించినట్లయితే వారు ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మానసిక వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. సమావేశంలో స్థానిక వైద్యులు డాక్టర్ రాయుడు, వెంకటరమణ, ప్రభుత్వ న్యాయవాది బాబు రాజేంద్రప్రసాద్, న్యాయవాదులు మాణిక్యరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** అంగవైకల్యం గల చిన్నారులు మానసిక ఒత్తిడికి గురికాకుండా చూసుకోవాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల బాలల శిక్షణ కేంద్రం పట్టణంలోని భవిత కేంద్రంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచమానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. మండలంలోని కొణిదేల,బిజనవేములతో గ్రామాల్లో అంగవైకల్యం విద్యార్థులు ఉన్నారు. వారు భవిత కేంద్రానికి వచ్చి చదువుకునేందుకు రాకపోకలకు ఇబ్బందులు ఉండటంతో రాలేకపోతున్నారని భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు విజయకుమారి, రవిబాబు న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో ఫైజున్నిసాబేగం ఎస్సై వెంకటసుబ్బయ్య, న్యాయవాదులు శరభయ్య, కొంగర వెంకటేశ్వరు, భవిత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి తేజ సాయి

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూరు

వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి జరగలేదని టిడిపి నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకట్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు సిఎం మద్యపానం నిషేధించి, ఓటు అడుగుతానని చెప్పి మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. యువత ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జయ సూర్య, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ముత్తుజావలి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, జమీల్, రసూల్ ఖాన్, ఓబుల్ రెడ్డి, సౌదీచందు, ప్రభు కుమార్, పైజులా, గని, వడ్డే శీను, కళాకరు, నిమ్మకాయల రాజు,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌరు వెంకట రెడ్డి

బలపాలపల్లె ప్రభుత్వ పాఠశాలలో నీటి ఎద్దడి

- మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థుల ఇబ్బందులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచర్ల మండలం బలపాలపల్లె గ్రామ శివారులో గల జడ్పిహెచ్ స్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారు. బలపాలపల్లి నుండి బేతంచెర్లకు వెళ్లే రోడ్డులో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్కూల్ బ్యాగ్‌లతోపాటు బాటిళ్లలో తాగునీరు తీసుకెళ్తున్న పరిస్థితి ఉంది. అయితే విద్యార్థులు ఇంటి దగ్గర నుండి తెచ్చుకున్న బాటిల్ మంచినీళ్లు అయిపోయి మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో నీళ్ల లేక రోడ్డు వెంట పోయి కాశిరెడ్డి నాయన ఆశ్రమం దగ్గరకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకొని భోజనం చేయాల్సిన పరిస్థితి ఉంది. బలపాలపల్లె గ్రామంలో ఉన్న పౌడరు ఫ్యాక్టరీలకు లారీలు నిత్యం తిరుగతుంటాయి. గ్రామంలోని క్వారీలలో ఉన్న బలపరాయిని బేతంచర్లలోనిపౌడర్ ఫ్యాక్టరీలకు ట్రాక్టర్లతో తరలిస్తుంటారు. బలపాలపల్లె గ్రామంలోని ప్రజలు బేతంచెర్ల పట్టణానికి నిత్యం రద్దీగా మోటార్ సైకిల్‌తో ప్రయాణం చేస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు వెంట వెళ్లే విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటి దగ్గర నుంచి వాటర్ బాటిల్‌లో తెచ్చుకున్న నీళ్లు అయిపోవడంతో కాశిరెడ్డి నాయన ఆశ్రమంకు నీళ్ల కోసం వెళ్తున్న విద్యార్థులు

నిరుపేద వికలాంగులకు భూములివ్వాలి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని నిరుపేద ఎస్సీ, బీసీ నిరుపేద వికలాంగులకు భూములు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు వంకధార రవికుమార్ కోరారు. మంగళవారం రుద్రవరం తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్‌కు ఆయన వికలాంగులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2000 సంవత్సరం నుంచి ఎస్సీ, బీసీ వికలాంగులకు భూములు ఇవ్వాలని కోరుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రుద్రవరం మండలం సంబంధించి 2018లో చిత్రేనిపల్లి, రుద్రవరం సమీపంలోని ఉన్న గుట్ట కొండ లక్ష్మీ నరసింహ స్వామి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బంజరు భూములు సర్వే నెంబర్ 647, 367, 366, 340 ఉన్న భూములను వికలాంగులకు అనుభవ దారులుగా గుర్తించి భూములు కేటాయించాలన్నారు. అలాగే భూమి లేని వారికి 3, నుంచి 5 ఎకరాల దాకా ప్రభుత్వ భూములను ఇవ్వాలన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటివరకు ఎన్నోసార్లు తాసిల్దార్ కు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. వారు ఎంతకు స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో 20 మంది అర్హులైన వికలాంగులకు భూములు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశామన్నారు. అధికారులు స్పందించి వెంటనే 20 కుటుంబాల వారికి భూములు మంజూరు చేసి పట్టాదారు పాసు పుస్తకాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీనివాసులు, వెంకట నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వికలాంగుల సంఘం నాయకులు వంకధార రవికుమార్

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళవారం పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై మాట్లాడారు. కార్పొరేట్ వైద్యానికి సమానంగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి జిల్లా వైద్యశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని అన్నారు. అనంతరం కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఒపిని పరిశీలించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించి పౌష్టిక ఆహారాన్ని తిని రుచి చూశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక ,వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, వెంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ, ఈవోఆర్ డి శ్రీనివాసులు నాయుడు, మండల వైద్యాధికారిని నాగలక్ష్మి దేవి, పశువైద్యాధికారి భాస్కరు, ఎంఈఓ బాలాజీ నాయక్ ,ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ జూబెర్, ఏపీఎం అనురాధ, ఏపీవో విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగార్జున రెడ్డి, వైసీపీ మండల నాయకులు రమణారెడ్డి, డైరెక్టర్ రామ సుబ్బయ్య, నాయకులు రాజన్న, మాలిక్, స్వామి దాసు, దానమయ్య, మాజీ సర్పంచి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెర్వుపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, సర్పంచ్ గడ్డల బాషా, నాయకులు పుల్లయ్య, నాగయ్య, రామ సుబ్బయ్య, భూపాల్, ఇమాం హుస్సేన్, బావాజీ, సూర్యనారాయణ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శివ శంకరుడు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **రుద్రవరం :** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష అని సర్పంచి తలారి చెన్నప్ప అన్నారు. మండలంలోని చిన్నకంబలూరు గ్రామ సచివాలయం ఆవరణలో ఎంపీడీవో మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రవరం పిహెచ్‌సి వైద్యాధికారి శ్రావణి, ఆలమూరు పిహెచ్‌సి వైద్యాధికారి అమర్నాథ్, ప్రత్యేక వైద్యాధికారులు జ్యోతివాణి స్త్రీ వ్యాధి నిపుణులు, శరత్ చంద్రలు పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. టాస్కోర్స్ సభ్యుడు డి ఎల్ డి ఓ జనార్దన్ రావు వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషక విలువల ఆహార పదార్థాల స్టాల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ వైస్ ఎంపిపి మహబూబ్ బాషా, సర్పంచ్ జమీలాబీ, డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న తెలిపారు. మండలంలోని ముసలమడుగు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వైద్యాధికారి సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వినోద్ కుమార్, జబీర్, విజయేంద్ర వర్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, మండల విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, అంగన్వాడీ టీచర్లు నాగమణి, సునీత, హరిత, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, శిరీష, ప్రభావతి, విజయమ్మ, పలు శాఖల అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలం చింతలయపల్లి గ్రామ సచివాలయంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కారపకుల నాగవేణి, సర్పంచి కారపాకుల లక్ష్మీ నారాయణ, నాయకులు అంబటి చంద్రమోహన్ రెడ్డి, వైద్య అధికారి డాక్టర్ రాజుకుమార్, ఎంపిడివో జీవి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జయరామకృష్ణ, శీలం శివనారాయణరెడ్డి, శీలంనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భార్గవిలత, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రతి పేదవాడికి రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని అందివ్వడమే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రధాన లక్ష్యమని సర్పంచ్ మౌళిబాష, ఎంపిపి వీరభద్రుడు, ఎంపీటీసీ లక్ష్మిరెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని చిన్నవంగలి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంను వారు ప్రారంభించారు. తహశీల్దార్ సుభద్రమ్మ , ఎంపీడీవో మహబూబ్‌దౌలా, ఈఓఆర్‌డి సుదర్శన్ రావుల పర్యవేక్షణలో వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం ఇద్దరు గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్,వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంఈఓ న్యాంతుల్లా,పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఓ రమణమ్మ, హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటమ్మ, ఎంపిహెచ్‌ఓ వెంకటేశ్వర్లు, మనోహర్, సూపర్‌వైజర్‌లు లింగారెడ్డి, సీతారాముడు, వైసిపి నాయకులు ఉప సర్పంచ్ రవిశంకర్ రెడ్డి, రామగురివిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, మల్లేశ్వర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల నగర పంచాయతీలోని 3, 4, 5 సచివాలయ పరిధిలోని ప్రజలకు 4వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ నాయకులు ఎస్ మూర్తి జావలి పాల్గొని మాట్లాడారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల, బేతంచెర్ల సిహెచ్సి సూపర్ ఇండెంట్ డాక్టర్ సాగరిక, డాక్టర్ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ, రమణ, విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : కంటి అద్దాలను అందజేస్తున్న అంబటి గురివిరెడ్డి

పాములపాడు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

బనగానపల్లె : వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొత్తపల్లి : ముసలమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

మహారాజశ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి నంబర్ 4/2023
బొల్లవరం సునీల్ తండ్రి బి.సత్యం, హిందూ, వయసు 48 సం॥లు, దుద్యాల గ్రామము, కొత్తపల్లి మండలము, నంద్యాల జిల్లా. ...అర్జీదారుడు
వర్సెస్
నిల్. ...రెస్పాండెంట్స్
జనరల్ నోటీస్
నంద్యాల జిల్లా, కొత్తపల్లి మండలం, దుద్యాల గ్రామమునకు చెందిన పై నెంబర్ లోని అర్జీదారుడు అయినా బొల్లవరం సునీల్ తండ్రి బి. సత్యం అనునతడు తనను బొల్లవరం జయరాజు తండ్రి బి.సత్యం, దుద్యాల గ్రామము అను అతనికి వారసుడుగా డిక్లేయర్ చేయమని పై అర్జీని దాఖలు చేసినాడు. కనుక ఇందుమూలముగా ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల 16/10/2023 తేదీన పగలు గం॥10.30 ని॥ పై కోర్టు ఎదుట మీరు గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షముగా పై అర్జీని తీర్మాని చేయబడును.
కోర్టు వారు ఉత్తర్వులు మేరకు
వాయిదా తేదీ: 16/10/2023
ఇట్లు
వేముల వెంకటేశ్వర్లు,
అర్జీదారు న్యాయవాది, ఆత్మకూరు, నంద్యాల జిల్లా.
సెల్ : 9885315007

మహారాజశ్రీ ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెంబర్ 2/2022 ఇన్ ఓ.ఎస్ 68/2017
ఎస్. పెద్ద స్వామిరెడ్డి.
...అర్జిదారుడు/డి. హెచ్. ఆర్
వర్సెస్
పిడుగు వేణుమాధవుడు.
...రెస్పాండెంట్/జే. డి. ఆర్
వేలం ప్రకటన
పైన కనబరిచిన డిక్రీ హోల్డర్ కు జె.డి.ఆర్ నుండి రావలసిన ఇ.పి. సొమ్ము రాబట్టుకొనుటకు ఈ క్రింద కన బరిచిన ఇ.పి. షెడ్యూలు దాఖల ఆస్తిని 20/10.2023 తేదీన పగలు గం॥10:30 ని॥కు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలము వేయబడును. కావున కొనదలిచిన వారు ఎవరైనా బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును అని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం అయినది.
షెడ్యూలు:- నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం రెవిన్యూ గ్రామ పరిధిలో గల జెడిఆర్ ఆస్తి వివరములు.

ITEM NO:1

Sy No.	Extent	cist	Name of the land
120	Ae 1.50 Cents	Rs.2.00	మంగలివాళ్ళచేను

DHr Velue	Amin Value
Rs. 4,00,000/-	Rs.11,00,000/-

చెక్కుబంది:-
తూర్పు : వెంకటస్వామి చేను.
పడమర : పంట కాలువ
ఉత్తరం : బేతి సత్యాలు భూమి
దక్షిణం : డి.వరలక్ష్మి భూమి
(జె.డి.ఆర్ కు వ్రాసి ఇచ్చిన వారి భూమి)

ITEM NO:2

Sy No.	Extent	cist	Name of the land
375	0.75 Cents	2.00	రేగడిమానుచేను

DHr Velue	Amin Value
Rs. 2,00,000/-	Rs.12,00,000/-

చెక్కుబంది:-
తూర్పు : ఆవులపాటి చిన్న పుల్లారెడ్డి మరియు ఇతరుల భూమి
పడమర : గుంటి మహానంది భూమి.
ఉత్తరం : సోంపల్లి శంకరయ్య భూమి.
దక్షిణం : డి.వరలక్ష్మి భూమి
(జె.డి.ఆర్ కు వ్రాసి ఇచ్చిన వారి భూమి
కోర్టు ఉత్తరం మేరకు
వాయిదా తేది: 20/10/2023
ఇట్లు
వేముల వెంకటేశ్వర్లు,
అర్జీదారు న్యాయవాది, ఆత్మకూరు, నంద్యాల జిల్లా.
సెల్: 9885315007

బహిరంగ ప్రకటన
రామిరెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి రంగన్న అను నేను నా సర్వీస్ బుక్కు నందు R. R వెంకటేశ్వర్లు అను విధంగా పడింది. అందులకు నాకు R.R తొలగించి రామిరెడ్డి వెంకటేశ్వర్లు తండ్రి రంగన్న గా మార్చుకోవడం జరిగింది.
ఇట్లు
తమ విధేయుడు
ఎం.వెంకటేశ్వరుడు
అడ్వకేట్ & నోటరీ. నంద్యాల
సెల్. 9440047193

పేపర్ ప్రకటన
మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓఎస్ : 67/2023
షేక్ కరిముల్ల ....వాది
వర్సెస్
షేక్ రేష్మ ...ప్రతివాది
ప్రతివాది చిరునామా:
ప్రతివాది/షేక్ రేష్మ, భర్త షేక్.కరిముల్ల తండ్రి మహబూబ్‌బాష, వయస్సు సుమారు 22సంవత్సరములు, గృహిణి, ముస్లిం, జామియా మసీదు దగ్గర, సున్నిపెంట గ్రామం, శ్రీశైలం, మండలం, నంద్యాల జిల్లా. పిన్ 518102, సెల్ నెం.9490727486
పై నెంబరు దావాలో వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 16వ తేదీ అక్టోబర్ నెల 2023సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయం గా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మాని ంచబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు
తేది:10.10.2023
శ్రీ షేక్.యాసిన్‌బాషా
శ్రీ షేక్.ఫాజిల్
శ్రీ షేక్ ఆదిల్
వాది తరుపు అడ్వకేట్లు
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

బహిరంగ ప్రకటన
మాదిగ సురేష్ బాబు తండ్రి చిన్న వెంకటేశ్వర్లు అయిన నేను నా కూతురు పేర్లలో ఇంటి పేరు మాదిగ అని పడినది. ఇప్పుడు బుచ్చిగాళ్ల గా మార్చవలసినదిగా మనవి. బుచ్చిగాళ్ల వరుణ్ తేజ్ మరియు బుచ్చిగాళ్ల నిత్యశ్రీజ్ఞ గా మార్చడం జరిగింది. అది పేపర్ ప్రకటన రూపంలో తెలియజేయడం జరిగింది.
ఇట్లు
తమ విధేయుడు
ఎం.వెంకటేశ్వరుడు
అడ్వకేట్ & నోటరీ. నంద్యాల
సెల్. 9440047193

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల
O.S. NO.633/2022
ది కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ నంద్యాల రిప్రెజెంటెడ్ బై సీనియర్ బ్రాంచ్ మేనేజర్. ...వాది
వర్సెస్
1.మేడా గురువయ్య వయసు 38 సం॥, తండ్రి మేడ సీత రామ సుబ్బయ్య, వ్యవసాయం H.No.17-185 పార్క్ రోడ్, నంద్యాల టౌన్ నంద్యాల జిల్లా.
2.పి.మహేష్ కుమార్ తండ్రి ఆదినారాయణ 38 సం॥, వ్యవసాయం, H. No.19-130, మేడం వారి వీధి, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. ..ప్రతివాదులు
ప్రతివాదులు కి దావా సమన్లు
వాది, ప్రతివాదులైన మీ నుండి ప్రామిసర్ నోటు బాకీ మొత్తం1,72,968-00 రాగోరి పై దావా దాఖలు చేసినాడు. ప్రతివాదులైన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నను స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, పై కోర్టులో 13-10-2023 తేదీన ఉదయం. 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ.13-10-2023
ఇట్లు
తాళంకి వెంకట ప్రసాద్
బి.కాం.బిఎల్.
అడ్వకేట్. సంజీవ నగర్, నంద్యాల.
సెల్ నెం.9866367559